E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

AUG 26

## తెలుసుకుందాం !

**ఆగస్టు 26: చరిత్రలో ఈరోజు**

1910: నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మథర్ థెరిసా జననం

1920: కవి, రచయిత, పాత్రికేయుడు ఏల్చూరి సుబ్రహ్మణ్యం జననం

1982: దేశంలో తొలి ఓపెన్ యూనివర్సిటీ డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ప్రారంభం

లి మహిళా సమానత్వ దినోత్సవం

లి అంతర్జాతీయ కుక్కల దినోత్సవం

మంగళవారం   తెలుగు గళం   26   ఆగస్టు   తెలంగాణ - ఆంధ్రప్రదేశ్




# భారత్‌పై సుంకాలను సమర్థించిన అమెరికా ఉపాధ్యక్షుడు

వాషింగ్టన్ :  భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలను అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సమర్థించుకునేందుకు యత్నించారు. ఉక్రెయిన్‌పై దాడిని ఆపమని రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై రెండవ సారి సుంకాలు విధించడం వంటి "దూకుడు ఆర్థిక పరపతిని ప్రయోగించారని జె.డి.వాన్స్ పేర్కొన్నారు. ఆదివారం మీట్ దిప్రెస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ చర్యతో రష్యా తమ చమురు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కష్టతరమవుతుందని అన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ సమావేశం అనంతరం వివాదాలు తలెత్తినప్పటికీ .. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించగలదని ఆశిస్తున్నామని అన్నారు. గత కొన్ని వారాలల్లో ఇప్పటికే ఇరువైపులా కొన్ని ముఖ్యమైన రాయితీలను చూశామని అన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేందుకే ట్రంప్ భారత్‌పై ద్వితీయ సుంకాలు వంటి దూకుడు ఆర్థిక అధికారాన్ని ప్రయోగించారని వాన్స్ పునరుద్ఘాటించారు. రష్యా యుద్ధాన్ని ఆపితే వారిని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోకి తిరిగి ఆహ్వానించవచ్చని ఆయన స్పష్టం చేయడానికి యత్నించారని అన్నారు. ఒకవేళ యుద్ధాన్ని విరమించకుంటే వారు ఒంటరిగానే మిగులుతారని అన్నారు.



# ట్రంప్ బానిసగా మోడీ

- బిజెపికి సాగిలపడుతున్న చంద్రబాబు, జగన్
- బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభ ప్రారంభం




ఒంగోలు సిటీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సృష్టిస్తూ ఆయుధాల విక్రయాలతో లాభాలు ఆర్జిస్తోన్న వేళ%ా% ప్రధాని మోడీ ఆయనకు బానిసగా ప్రవర్తిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ఒంగోలులో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రష్యా వద్ద చమురు కొనుగోలుపై ట్రంప్ విధించిన ఆంక్షలను మోడీ వ్యతిరేకించకపోవడం శోచనీయమన్నారు. దేశాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని వివరించారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలిజం అణచివేత చర్యల మాటున ఆదివాసీలను ఏరివేసి అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. శవపేటికలపై సైతం జిఎస్‌టి వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని మోడీ పీలుస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా పెత్తనం సాగిస్తున్నారని, ప్రతిపక్ష ముఖ్యమంత్రులను టార్గెట్ చేసేందుకే మోడీ కొత్త చట్టం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రులకు జైలు శిక్ష పడితే పదవి కోల్పోయేలా పార్లమెంటులో చట్టం తేవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదన్నారు. ఆ చట్టాన్ని అమలు చేయాలంటే మొదట గుజరాత్‌లో 12 మందిని హత్య చేసిన అమిత్ షాపై ప్రయోగించాలని అన్నారు. రాజ్యాంగంపై మోడీకి నమ్మకం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులమని చెప్పుకునే చంద్రబాబు నాయుడు, జగన్ ఢిల్లీలో నరహంతకుల కాళ్లు మొక్కుతున్నారని ఆగ్రహించారు. అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు సాగు భూములు కట్టబెట్టడం, రాజధాని, పరిశ్రమల పేరుతో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఊసరవెల్లిలా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మారిపోతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కమ్యూనిస్టు పార్టీ శక్తి సామర్థ్యాలను కూడగట్టి నిరంతర పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జెవి.సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, జల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



## కరాటే టోర్నమెంట్‌లో మెరిసిన తమ్మడపల్లి(జి)విద్యార్థులు



**తెలుగు గళం న్యూస్,జాఫర్ ఘడ్**

హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ఆల్ స్టైల్ కరాటే అండ్ కుంగ్‌ఫూ ఓపెన్ టోర్నమెంట్ లో జఫర్ఘఢ్ మండలం తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన విద్యార్థులు ఘన విజయం సాధించారు. 9వ తరగతి చదువుతున్న రాపర్తి సాత్విక్,రాపర్తి సంజయ్ తమ ప్రతిభను చాటుకొని పలు విభాగాల్లో మెడల్స్ సాధించారు. ముఖ్యంగా కటా విభాగంలో గోల్డ్ మెడల్ గెలుచుకొని తమ గ్రామానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య,ఉపాద్యాయులు సంపత్,సురేష్,కోచ్ అన్నెపు రాజేంద్రం,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు విద్యార్థుల విజయంపై ఆనందం వ్యక్తం చేసి,వారిని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు.

## రేగొండ మండల కుమ్మరి సంఘం అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

రేగొండ మండల కేంద్రంలో సోమవారం కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ ఆకారపు శంకర్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ కుమ్మరి సంఘం రేగొండ మండల అధ్యక్షులుగా దుంపేటి బిక్షవతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆకారం శంకర్ మండల కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. మండల కేంద్రంలోని రావులపల్లికి చెందిన దుంపేటి బిక్షపతి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైనట్లు జిల్లా ఇన్చార్జి ఆకార శంకర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా దుంపేటి పోషాలు, మండల ప్రధాన కార్యదర్శిగా చిగురు మామిడి మోహన్, కోశాధికారిగా ఆరుట్ల రఘు, సహాయ కార్యదర్శిగా నాంపల్లి శంకర్, కార్యదర్శిగా అన్నారపు రాజేందర్, ప్రచార కార్యదర్శిగా అన్నారపు సతీష్, సలహాదారులుగా అన్నారపు శంకరయ్య, పెద్దపెల్లి రమేష్, శనిగీరపు వెంకన్న, అన్నారపు భాస్కర్, దుంపేటి నాగరాజులను ఏకగ్రీవంగా నియమించినట్లు శంకర్ తెలిపారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన దుంపేటి బిక్షపతిని జిల్లా,మండల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించిన కుల సంఘం రాష్ట్ర,జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి కుల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం నాయకులు ఇటకాల రమేష్, కూనారపు రఘు, సముద్రాల రాజు, కొండపర్తి ఇస్తారి, ఆవు నూరి రామన్న, ఓదెల చందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతుకలను నొక్కలేరు



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర అడ్డుకుంటారనే వంకతో భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నాయకులను అరెస్టు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచుకోవడం చాలా విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి. జడ సతీష్. కొండేటి సత్యం మాట్లాడుతూ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతులను నొక్క లేరని ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలపై అబద్ధపు హామీలపై ప్రతిపక్ష పార్టీగా మా పోరాటం కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా యాత్రలు చేపట్టడం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారు చేసేది జనహిత యాత్ర కాదని జనద్రోహయాత్రాన్ని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేయాలని మహిళలకు 2500 రూపాయలు మరియు కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఆసరా పెన్షన్ల పెంపుదల. గ్యాస్ సబ్సిడీలు అందే విధంగా వారి హామీలు నెరవేర్చే విధంగా ఆలోచించి పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. బిజెపి నాయకులతోపాటు విద్యార్థి పరిషత్ నాయకులను అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని అన్నారు.

## భార్యను ఊపిరి ఆడనీయకుండా హత్య 24 గంటల్లోనే నిందితుడు అరెస్ట్

**తెలుగు గళం న్యూస్ వరంగల్,ఆగస్టు 25**




అదనపు కట్నం కోసం భార్యను వేధించి,చివరికి ఊపిరి ఆడనీయకుండా చంపిన భర్తను వరంగల్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా దిర్శనపల్లి గ్రామానికి చెందిన బాదావత్ అశోక్ కుమార్తె గౌతమి,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండాకు చెందిన బానోతు గణేష్‌ను గత మే నెలలో వివాహం చేసుకుంది. పెళ్లి సమయంలో ?2.5 లక్షల నగదు, బంగారు ఆభరణాలు,భూమి హామీగా ఇచ్చినప్పటికీ గణేష్ అదనపు కట్నం కోసం భార్యను నిరంతరం హింసించాడు. ఇప్పటికే రెండు సార్లు నగదు తీసుకున్న గణేష్,మరో మహిళను పెళ్లి చేసుకోవాలన్న ఉద్దేశంతో భార్యను అడ్డుగా భావించి,జూలై 23న అర్ధరాత్రి నిద్రలో ఉన్న గౌతమిని బెడ్‌షీట్‌తో ఊపిరాడకుండా చేసి క్రూరంగా హత్య చేశాడు. తరువాత తనకు ఏమీ తెలియనట్టు నటిస్తూ గౌతమిని ఆసుపత్రికి తరలించినా,వైద్యులు అప్పటికే మరణించిందని ధృవీకరించారు. నిందితుడు పరారీలో ఉండగా,వరంగల్ చౌరస్తా వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బానోతు గణేష్ (23)ను కోర్టులో హాజరు పరచగా,జ్యుడీషియల్ రిమాండ్‌కి పంపారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్ ఎన్.కరుణాకర్,ఎస్ఐ శివకృష్ణ,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్,కానిస్టేబుల్స్ రామ్ కుమార్,విజయ్లను ఏఎస్పీ అభినందించారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు స్వాగతం పలికిన కొలిపాక సతీష్

**తెలుగు గళం న్యూస్ జనగామ/స్టేషన్ ఘనపూర్ ఆగస్టు 25**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న జనహిత పాదయాత్ర లో పాల్గొనేందుకు వస్తున్న క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి సమీపంలో స్టేషన్ ఘనపూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కొలిపాక సతీష్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ...

**తల్లాడ గళం న్యూస్**



తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణి కార్యక్రమం జరిగింది. మునుకూరి అప్పిరెడ్డి కుమార్తె, అల్లుడు (ఎన్నారై) సహకారంతో నిరుపేదలు, వృద్ధులు వికలాంగులు వితంతువులు వందమందికి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్ మరియు ఎంపీడీవో సురేష్ బాబు అలాగే తల్లాడ సెకండ్ ఎస్ఐ బానోతు వెంకటేష్, ఈవో కృష్ణారావు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ రోజుల్లో ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలి అనే భావన కలగడం ఇది ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరగటం ఎంతో విశిష్టమైనది అని వారు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ఎన్.ఆర్.ఐ దాతల సహకారంతో ఈ యొక్క మహోన్నతమైన సేవా కార్యక్రమాన్ని క్లబ్ చేతుల మీదగా చేయటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఇలాగే అందరం కలిసి ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుగ్గదేవర అజయ్ కుమార్, షేక్ ముస్తఫా,మునుకూరి అప్పి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, ఉపాధ్యక్షులు గురజాల నారాయణరావు, ఉపాధ్యక్షులు షేక్ మేహారాజ్, సహాయ కార్యదర్శి రుద్రాక్ష నరసింహచారి, సహాయ కార్యదర్శి అద్దంకి సురేష్, ప్రచార కార్యదర్శి గొడ్ల శ్రీనివాసరావు, కోశాధికారి గొల్లమందల నాగబాబు, ఉప కోశాధికారి మేడి రాంబాబు, శీలం కరుణాకర్ రెడ్డి, మేడి యాకూబ్, తేలూరి చిన్న ఏసు, అద్దంకి ప్రసాద్, గుమ్మా నరేష్, షేక్ సైదా, మేడి బసవయ్య, పున్నం శ్రీనివాసరావు, ఇస్నేపల్లి బాబురావు, ఎన్ వెంకటకృష్ణ, తాళ్ల కరుణాకర్, తోట నవీన్,పూల హనుమంతరావు, వాడవల్లి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫోటోగ్రాఫర్ బండి కమలాకర్ కు సన్మానం



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్లోని ఓ హాల్లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్, మైస బదుషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## "చలో వర్ధన్నపేట - జనహిత పాదయాత్ర"లో కురవి మండల కాంగ్రెస్ నాయకులు



మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్

వర్ధన్నపేటలో జరుగుతున్న "జనహిత పాదయాత్ర"లో కురవి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,వాటి పరిష్కారం కోసం పోరాడే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆవిరే మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్,కురవి మాజీ సర్పంచ్ బానోత్ తుకారం నాయక్,మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండల కేంద్రంలో భాజపా శ్రేణుల ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులతో కలిసి బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపూరి రాజమౌళి గౌడ్,వెన్నెంపల్లి పాపయ్య బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో శ్వేత రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వనికి చెప్పడంలో ఉన్న చిత్తశుద్ధి పనులు చేయడంలో లేదన్నారు. ఇప్పటివరకు ఆరు గ్యారంటీల పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా కాలక్షేపం చేస్తోందని బీజేపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి మండిపడ్డారు. రేగొండ మండలంలోని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే కాకుండా అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సదుపాయాలు కల్పించాలని, అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు జారీ చేయాలని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని,అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. మండలంలోని పలు గ్రామాలలో గ్రామపంచాయతీ లకు కేటాయించిన ట్రాక్టర్లు రిపేర్లతో మరుగున పడ్డాయని,పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని,గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.





ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపెల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి కిరణ్, పెండల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి,జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి,గోపాల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి తూర్పటి మల్లేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గలీఫ్ శివకృష్ణ,నరహరి దేవేందర్, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరుబాట



**ధర్మసాగర్ ఆగస్టు 25 (తెలుగు గళం)**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి పార్టీ శ్రేణులు తాహశీల్దార్ కి కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న? సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయరామారావు మాట్లాడుతూ..గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా రైతులకు సన్న వడ్లకు బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు సరైన సమయంలో యూరియా కొరత లేకుండా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద మహిళల ఖాతాల్లో వెంటనే 2500/- రూపాయలు జమ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో వృద్దులకు 4000/- రూపాయలు వికలాంగులకు 6000/- పెన్షన్ హామిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ పథకం కింద డబ్బులతో పాటు తులం బంగారం ఇచ్చి పేదింటి ఆడ బిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరారు

## అన్నసాగరం క్రాస్ రోడ్లో కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం



**తెలుగు గళం న్యూస్ హన్మకొండ**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో జరుగుతున్న జనహిత పాదయాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పెద్దపెల్లి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఠాగూర్ ని అన్నసాగరం క్రాస్‌రోడ్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాయపురం సాంబయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రకు బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**తెలుగు గళం న్యూస్ అయినవోలు**



హనుమకొండ జిల్లా అయినవోలు మండలంలో గల ఒంటి మామిడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు వర్ధన్నపేట లో జరగబోయే జనహిత పాదయాత్రకు ఉత్సాహంగా బయలుదేరినారు జై కాంగ్రెస్ జై కే ఆర్ నాగరాజు అని నినాదాలు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి యజమానులకు అప్పగింత



**తెలుగు గళం న్యూస్ వరంగల్, ఆగస్టు 25**

వరంగల్ ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలకి చెందిన ఏడుగురు వ్యక్తులు గత కొన్ని రోజుల్లో తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు తక్షణమే చర్యలు ప్రారంభించారు. ఇంతే జార్ గంజ్ ఇన్స్పెక్టర్ ఎం.ఎ.శుకూర్ మార్గదర్శకత్వంలో,ఎస్.ఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సిఇఐఆర్ పోర్టల్ ను ఉపయోగించి ఆ మొబైల్ ఫోన్లను ట్రాక్ చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని,క్రమపద్ధతిలో అన్వేషణ జరిపి మొత్తం 7 మొబైల్ ఫోన్లు గుర్తించి తిరిగి యజమానుల చెంతకు చేర్చారు. ఈ చర్యలో ఆన్‌లైన్ రైటర్ సందీప్,క్రైమ్ కానిస్టేబుల్ దీపక్ కీలక పాత్ర పోషించారు. వీరి కృషిని గుర్తించిన ఇన్స్పెక్టర్ శుకూర్ వారిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. పోలీసుల ఈ చొరవపై మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ,పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్స్పెక్టర్ శుకూర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న సందర్భంలో సిఇఐఆర్ పోర్టల్ ఎంతో ఉపయోగకరమైన సాధనం. ప్రతి ఒక్కరు తమ ఫోన్ల ఐఎంఇఐ నంబర్ వివరాలను భద్రపరచుకోవాలి. ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటాం"అని తెలిపారు.


SWECHA
A COMPLETE WOMEN'S FASHION WEAR
ONLY FOR
WOMEN'S
KURTIS
JEANS
LEGGINS
GOWNS
PLAZO
DUPATTA
T-SHIRTS
PATIALA
INTIMATES